

జంపన్నను తీసుకువెళుతున్న పూజారులు

## జంపన్న తిరుగుపయనం

**కన్నెపల్లికి తీసుకువెళ్లిన పూజారులు**

తాడ్వాయి, ఫిబ్రవరి 23: సమ్మక్క కొడుకు జంపన్న తిరుగుపయనమయ్యాడు. కన్నెపల్లిలోని జంపన్న గుడికి డోలి వాయిద్యాల నడుమ పూజారులు తీసుకెళ్లారు. మంగళవారం పూజారి పోల బోయిన సత్యం, రక్షకుడు గొంది సాంబశివరావు జంపన్న వాగు ఒడ్డున గద్దెపై ప్రతిష్ఠించారు. నాలుగు రోజులపాటు భక్తులకు దర్శనమిచ్చిన జంపన్నను పూజారి సత్యం శుక్రవారం రాత్రి 7.55 గంటలకు రహస్య పూజలు నిర్వహించిన అనంతరం జంపన్న, హనుమాన్ పడిగెలను కన్నెపల్లిలోని గుడికి తీసుకెళ్లారు.



మామిడి చెట్టు కింద ఉన్న శివలింగం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు

## మేడారం భక్తులతో కిక్కిరిసిన రామప్ప

వెంకటాపూర్, ఫిబ్రవరి 23 : రామప్ప దేవాలయం మేడారం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. తిరుగుప్రయాణంలో రామప్పను సందర్శించడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. రామలింగేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భక్తులకు హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మామిడి చెట్టు కింద గల శివలింగం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. ఆలయ ప్రాముఖ్యతను గైడ్ల ద్వారా తెలుసుకోని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాల్లో, నందీశ్వరుడి వద్ద ఫొటోలు దిగుతూ ఆహ్లాదంగా గడిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 23 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 12వ వార్డు కాశీంపల్లికి చెందిన పులి సంతోష్ వృత్తిలో భాగంగా గురువారం కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతున్నాడు. ఈ క్రమంలో కాలు జారి కిందపడడంతో కాలు, రెండు పక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. తోటి కార్మికులు అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖాకు తరలించారు. విషయం తెలుసుకున్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, సొసైటీ అధ్యక్షుడు పులి వేణుగోపాల్ గౌడ్ బాధితుడిని పరామర్శించారు. సంతోష్‌గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



గట్టమ్మ వద్ద భక్తుల కోలాహలం

## గట్టమ్మకు మొక్కులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 23 : గట్టమ్మ దేవాలయం మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం తల్లికి పసుపు, కుంకుమలు, చీరె, రవికలు, పూలు, పండ్లు సమర్పించి మొక్కలు చెలించుకున్నారు. పోలీస్, రెవెన్యూ శాఖ, దేవాదాయ శాఖల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయండి

- గత ప్రభుత్వ తప్పులు వెతకడంకాదు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కోపంతో రైతు నోట్లో మట్టి కొట్టకండి
- గత ప్రభుత్వ తప్పులు వెతకడం మానండి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజం



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకులు

కాళేశ్వరం, ఫిబ్రవరి 23 : రేవంత్ ప్రభుత్వం ఎంతసేపూ గత ప్రభుత్వం తప్పులు ఎక్కడ దొరుకుతాయా అంటూ వెతకడం పక్కన బెట్టి.. మీరు ఇస్తానన్న ఆరు గ్యారంటీలను ముందుగా అమలు చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం ఆయన పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం దేవస్థానానికి వచ్చారు. ముందుగా ముక్తీశ్వర స్వామి సన్నిధిలో దర్శనం చేసుకున్నాక హరిత అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 సీట్లు గెలిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయని చెప్పడం తగదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక మేడిగడ్డ బరాజ్ మాత్రమే కాదని, ఎక్కడో మూలన కొద్దిగా నెర్రెలు చూపితే ఆ ప్రాజెక్టుపై కోపంతో రైతు నోట్లో మట్టి కొట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక వనరులతో ఏడాదికి రూ.400 కోట్లు వచ్చేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇసుక పాలసీ తీసుకవచ్చి ఏడాదికి రూ.1800 కోట్ల ఆదాయానికి పెంచిందని గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో ఇసుక మాఫియా అంటూ మాట్లాడిన మీకు మీ హయాంలోనూ అవే ఇసుక క్వారీలు నడుస్తున్నాయి కదా? అన్నారు. మీ ప్రభుత్వంలోని ఓ మంత్రికి చెందిన ఏడు ఇసుక లారీలు పట్టుబడితే రాత్రికి రాత్రి ఎలా మాయం అయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై కోపంతో అప్పటి సంక్షేమ పథకాలను రద్దు చేసే కుట్ర చేయడం తగదన్నారు. ఇప్పటివరకు కనీసం పింఛన్లు కూడా ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. రైతు బంధు, దళితబంధు లాంటి పథకాలను కొనసాగించే ఉద్దేశం ఉందా లేదా స్పష్టం చేయాలన్నారు. మీ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు పూర్తవుతున్నా గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ఇప్పుడు తెల్లరేషన్ కార్డు ఉంటేనే అంటూ షరతులు విధించడం, పాత బకాయిలు చెల్లిస్తేనే అర్హులంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం సబబుకాదన్నారు. బకాయిలు ఉన్న గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం లాంటి చర్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేదంటే ప్రజల పక్షాన ఉద్యమాలతో బుద్ధి చెప్తామన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావు, ధర్మకర్తలు అడప సమ్మయ్య, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, మాజీ ధర్మకర్తలు తిరుపతి రెడ్డి, నాయకులు సురేశ్, పోటు శ్రవన్ రెడ్డి, కావేరి శేఖర్, చందు పాల్గొన్నారు.

### ప్రజల పక్షాన నిలబడుతాం : పుట్ట మధుకర్

తమ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడుతామని, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఇంత అద్భుతంగా తీర్చారని, ఈ అభివృద్ధిని ఇక్కడితోనే ఆపి వేయాలని చూస్తే ప్రజా గొంతుకై ఉద్యమిస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. తమ పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం అయ్యింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి కాదని ఎద్దేవా చేశారనీ, కానీ కేసీఆర్ మూడేండ్లలోనే ఇంత పెద్ద ప్రాజెక్టును పూర్తి చేసి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. ఇప్పుడు అధికారం ఉంది కదా అని ప్రాజెక్టు గురించి నిందలు వేయడం సరికాదన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

కాళేశ్వరం గ్రామంలో ఇటీవల చల్లా విష్ణు మృతిచెందగా ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ మధు పరామర్శించారు. అనంతరం ధర్మకర్త రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.



మేడారంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తులభారం

### తప్పుడు మెస్సేజ్ లింక్‌లను నొక్కొద్దు

గణపురం, ఫిబ్రవరి 23 : స్టేట్ బ్యాంకు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి దానిలో మిమ్మల్ని యాడ్ చేసినట్టుగా ఒక గ్రూప్ మీ వాట్సాప్‌లో కనిపిస్తుందని దానిని నొక్కి మోసపోవద్దని గురువారం ఎస్సై సాంబమూర్తి ప్రజలకు సూచించారు. మీకు రివార్డు పాయింట్లు 750 ఉన్నాయి, వాటిని క్లెయిమ్ చేసుకోవాలంటే కింది లింక్‌ను నొక్కమని కనిస్తుందన్నారు. లింక్‌ను నొక్కి ఆర్థికంగా మోసపోవద్దన్నారు. ఆ గ్రూప్ వచ్చిన వారు వెంటనే లెఫ్ట్ కావాలని, మీ మొబైల్‌లో నుంచి మాత్తమే గ్రూప్‌ను డిలీట్ చేయాలని సూచించారు.

### ఎమ్మెల్యే నందిత మృతికి సంతాపం

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు సంతాపం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.

### గుండెపోటుతో ఇద్దరు మృతి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 : జాతరలో శుక్రవారం ఇద్దరు భక్తులు గుండెపోటుతో మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లికి చెందిన సాంబయ్య(40), పెద్దపల్లి జిల్లామంథనికి చెందినబుధారపు లక్ష్మి(68) తల్లుల దర్శనానికి వచ్చారు. ఈ ఇద్దరు జాతరకు వచ్చి మృతి చెందడంతో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకుంది.



లారీని వెనుక నుంచి ఢీకొన్న తూఫాన్ వాహనం

## వాజేడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగిఉన్న లారీని ఢీకొన్న వాహనం
- ఇద్దరు మృతి, డ్రైవర్‌కు గాయాలు
- మృతుల్లో సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్

వాజేడు, ఫిబ్రవరి 23 : మండలంలోని పాయబట్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న లారీని తూఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా డ్రైవర్ గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి మేడారానికి వెళ్తున్న తూఫాన్ వాహనం పాయబాట్ల గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని శుక్రవారం ఢీకొంది. ఈ సంఘటనలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మిల్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి కొంగుపల్లి గ్రామానికి చెందిన పరాట సురేశ్ (18), పేరూరు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పెరుమాళ్(50) మృతిచెందగా డ్రైవర్‌కు గాయాలయ్యా యి. వెంకటాపురం సీఐ బండారు కు మార్ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుగు ప్రయాణంలో మేడారం భక్తులు

- వన్‌వేలో వాహనాల బిజీ
- ఇబ్బందుల్లో అటవీ గ్రామాల ప్రజలు
- కాటారం, కమలాపూర్ దారుల్లో పెరిగిన రద్దీ
- వైద్య శిబిరాలకు సౌకర్యాలు నిల్



మేడారం నుండి వన్ వే ద్వారా కమలాపూర్ మీదుగా భూపాలపల్లి హైవేకు చేరుకుంటున్న ప్రైవేట్ వాహనాలు

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ) : అమ్మవార్ల దర్శనానికి మేడారం వెళ్లిన భక్తులు శుక్రవారం నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల భక్తులు భూపాలపల్లి మీదుగా గణపురం, ములుగు, పస్రా, తాడ్వాయి నుంచి మేడారం చేరుకుంటున్నారు. అయితే వీరందరికీ కాటారం, కమలాపూర్ రూట్‌లో వెళ్లే అవకాశం ఉన్నా అధికారులు వన్ వే విధించారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను వెళ్లేటప్పుడు గణపురం, ములుగు మీదుగా పంపిస్తూ తిరుగు ప్రయాణంలో మాత్రం ప్రైవేటు వాహనాలను కమలాపూర్, కాటారం రూట్లలో అనుమతిస్తున్నారు. దీంతో ఈ దారుల్లో రద్దీ పెరుగుతున్నది. ఈ దారుల్లో ఉన్న చేతి పంపులను అధికారులు రిపేరు చేయించకపోవడంతో భక్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. మార్గ మధ్యంలో ఆగి సేద తీరే అవకాశం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా కమలాపూర్ రూట్‌లో కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్ధారం, దూదేకులపల్లి, ఆజంనగర్, నాగారం, నందిగామ, అలాగే కాటారం రూట్‌లో చింతకాని, యామన్‌పల్లి, మహాముత్తారం, బోర్లగూడెం తదితర గ్రామాలున్నాయి. ఈ రూట్లలో వన్ వే విధించడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రూట్లలో కేవలం మేడారం వెళ్లి తిరిగి వచ్చే భక్తులను మాత్రమే అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో అటవీ గ్రామాల ప్రజలు పోలీసులతో వాగ్వాదాలకు దిగుతున్నారు. అలాగే కమలాపూర్ క్రాస్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించలేదు. పోలీసు క్యాంపులో కూర్చుని సేవలందిస్తున్నారు. కనీసం తాగు నీటి వసతి కల్పించలేదని వారు వాపోతున్నారు.



మొగుళ్లపల్లి : మొక్కులు సమర్పిస్తున్న జడ్జి పంచాక్షరి దంపతులు

## మినీ జాతరలకు జనసందోహం

- పూరేడుగుట్ట, మొగుళ్లపల్లి మినీ మేడారానికి తరలి వచ్చిన భక్తులు

చిట్యాల, ఫిబ్రవరి 23 : మినీ మేడారం జాతరలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిట్యాల మండలం వెంచరామి గ్రామ శివారు పూరేడుగుట్ట మినీ జాతరలో సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలను భక్తులు దర్శించుకున్నారు. మానేరు వాగులో పుణ్యస్నానాలు చేసి తలనీలాలు సమర్పించారు. తల్లులకు పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె సారె, కొబ్బ రి కాయలు, బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర నేడు శనివారం వన ప్రవేశంతో జాతర ముగియనున్నట్లు ఈవో నాగేశ్వర్ తెలిపారు. అలాగే మొగుళ్లపల్లి-ములుకలపల్లి సమ్మక్క-సారలమ్మ జాతర శుక్రవారం రాత్రి వరకు భక్తులతో కిక్కిరిసింది. మొగుళ్లపల్లికి చెందిన హైదరాబాద్ ఎల్‌బీ నగర్ అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్డి చిలుకమారి పంచాక్షరి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి తల్లులకు మొక్కులు చెల్లించారు. జాతర కమిటీ చైర్మన్, సభ్యులు జడ్జిని శాలువాలతో సత్కరించారు. ఎస్సై మాధవ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



చిట్యాల : సమ్మక్క గద్దే వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

# పోలీసు జాతర

- సమన్వయ లోపం.. భక్తులకు శాపం
- సీఎం దర్శన సమయంలో భక్తులపై లాఠీచార్జి..
- హిజ్రాలపై దాడి..
- మీడియా ప్రతినిధులపైనా జులుం..
- నో ప్రోటోకాల్



భక్తులపై లాఠీ ఎత్తుతున్న పోలీస్ అధికారి

ములుగు, ఫిబ్రవరి23 (నమస్తే తెలంగాణ) : మేడారం జాతరలో పోలీసులు రెచ్చిపోయారు. అనుభవం లేనివారికి జాతర డ్యూటీలు వేయడంతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడ్డారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ, చిలుకల గుట్ట నుంచి సమ్మక్కను గద్దెలకు తీసుకొచ్చే సమయంలో పోలీస్ అధికారులు, రోప్‌పార్టీ సిబ్బంది మీడియా ప్రతినిధులపై ఆంక్షలు విధించారు. సారలమ్మను తీసుకొచ్చే సమయంలో పోలీసులు ఎలక్ట్రానిక్ మీడియా కెమెరా మెన్లపై దాడి చేయగా ఓ కెమరామెన్ గాయపడ్డాడు. చిలుకల గుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చే సమయంలోనూ మీడియా ప్రతినిధులను చిలుకలగుట్టుకు వెళ్లే గేట్ వద్దనే అడ్డుకున్నారు. కవరేజ్ కోసం పాస్‌లు ఉన్న జర్నలిస్టులను గద్దెల సమీపంలోని మీడియా పాయింట్‌కు వెళ్లనివ్వలేదు. దీంతో జర్నలిస్టులు ఆందోళన చేయాల్సి వచ్చింది.

### సీఎం రాక సందర్భంగా రెచ్చిపోయి..

సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవార్ల గద్దెలపైకి వచ్చే సమయంలో కొందరు పోలీసు అధికారులు రెచ్చిపోయారు. భక్తులను దర్శనానికి రాకుండా నిలువరించేందుకు లాఠీఝులిపించారు. చొక్కాలు చినిగిపోయేలా ప్రతాపం చూపించారు. ములుగు ఎస్పీ శబరీష్ జాతరలో ఒక్కడై సమన్వయం చేశారు. అయినా అనుభవంలేని ట్రైనీ ఐపీఎస్‌లు, బయటి జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, రోప్ పార్టీ పోలీసుల మధ్య సమన్వయం లేక ఎవరికి వారై వ్యహరించారు. గద్దెల ప్రాగణంలో తప్ప జంపన్నవాగు, బస్‌స్టేషన్, జనం రద్దీ ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ కొరవడింది. వీఐపీల చుట్టూ తిరగడమే సరిపోయింది. పోలీసు అధికారుల మధ్య సమన్వయం, పర్యవేక్షణ లేక దర్శనం సమయంలో భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. దర్శనం కోసం పోలీసులు, సిబ్బంది బంధుప్రీతి చాటుకున్నారు. దగ్గరుండి తమవాళ్లను గద్దెలపైకి పంపించి భక్తులకు ఇబ్బందులు కలిగించారు. వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల విషయంలో ప్రొటోకాల్ పాటించకుండా తమకు సబంధంలేదనే విధంగా వ్యవహరించారు. మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి పాస్ చూపించినా కూడా గద్దెల వద్దకు వెళ్లకుండా పోలీసులు నిలువరించారు. గురువారం రాత్రి సమ్మక్కను గద్దెకు తీసుకువచ్చే సమయంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారిని కూడా గద్దెల ప్రధాన గేట్ ఎదుట అడ్డుకున్నారు. జాతర బందోబస్తు కోసం 14వేల మంది పోలీసులను, 50మందికి పైగా పోలీసు ఉన్నతాధికారులను నియమించారు. అయితే జాతరలో అనుభవం లేనివారికి సెక్టార్ డ్యూటీ వేయండతో సమన్వయం లేక అతిగా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తాయి.

## ఏఆర్ ఎస్ఐని కొట్టిన ఎస్పీ

**భార్యను దర్శనానికి తీసుకెళ్తుండగా ఘటన**

ములుగు, ఫిబ్రవరి23(నమస్తేతెలంగాణ) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ విభాగంలో పనిచేస్తున్న ఏఆర్ ఎస్ఐ రవీందర్‌ను విధి నిర్వహణలో ఉన్న ఎస్పీ కొట్టాడు. డ్యూటీలో ఉన్న ఏఆర్ ఎస్ఐ రవీందర్ తన భార్యను శుక్రవారం రాత్రి మేడారంలో సమ్మక్క-సారలమ్మ దర్శనం కోసం క్యూలైన్ నుంచి గద్దెల వద్దకు తీసుకెళ్తున్న క్రమంలో గమనించిన సదరు ఐపీఎస్ అధికారి లాఠీతో బాదాడు. డ్యూటీ వదిలి ఎందుకు వెళ్తున్నావంటూ కొట్టాడు. ఈ ఘటనతో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు నివ్వెరపోయారు. తన భర్తను కొట్టవద్దని రవీందర్ భార్య ఎస్పీ కాళ్లపై పడి ప్రాధేయపడడంతో ఎస్పీ వదిలిపెట్టాడు. ఈ ఘటనపై భక్తులు ఎస్పీని అభినందించగా సిబ్బంది మాత్రం ఎస్పీ ఇలా చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.



ఎస్పీ తీరును నిరసిస్తూ ఆందోళన చేస్తున్న పోలీస్ సిబ్బంది



తల్లులను దర్శించుకొని బయటికి వస్తున్న భక్తులు






బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద స్నానాలు చేస్తున్న భక్తులు, తల్లుల సన్నిధిలో భక్తులు


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475
NTW-323017

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED




★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565